క్లుప్తంగా

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి


మాట్లాడుతున్న ఎస్సై సతీశ్

కోరుట్లరూరల్: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకోవాలని ఎస్సై సతీశ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం రాత్రి కల్లూరు గ్రామంలో యువకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇటీవల మోటార్ సైకిళ్ల దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయని, గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు ముందుకు రావాలని కోరారు. యువత ఉన్నత చదువులు చదువుకొని గ్రామానికి పేరు తేవాలని సూచించారు. సర్పంచ్ వనతడుపుల అంజయ్య, ఎంపీటీసీ చిట్నేని లత పాల్గొన్నారు.

మాయావతి సభను విజయవంతం చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న బహుజనులు

ఇబ్రహీంపట్నం: మే 7వ తేదీన నిర్వహించే మాయావతి సభను జయప్రదం చేయాలని అంబేద్కర్ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు మండలంలోని వర్షకొండ గ్రామంలో చలో మాయావతి సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. నిరుద్యోగులకు భరోసా కల్పించేందుకు మాయవతి హాజరయ్యే సభలో బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు గంగాధర్, కిషోర్, అజయ్, రాహుల్, ప్రశాంత్, మహేశ్, విజయ్, శ్రీధర్ పాల్గొన్నారు.

వైభవంగా శివకల్యాణం


పూజల్లో పాల్గొన్న భక్తులు

జగిత్యాల: లోక కల్యాణార్థం జిల్లా కేంద్రంలోని శుభమస్తు గార్డెన్స్‌లో వారంరోజులుగా ప్రముఖ వేద పండితులు తీగుళ్ల విషశర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివపురాణం ఆదివారం ముగిసింది. చివరిరోజు కిరాతార్జునీయం, గంగావతరణ, నరకయాతనలు, పురాణ మహాత్యాల గురించి వివరించారు. అనంతరం శివకలాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. చంద్రప్రకాశ్, వంశీకృష్ణ, స్పందన, రామారావు, ఉమాశంకర్, సామాజిక వేత్త తాటు రాంచంద్రం పాల్గొన్నారు.

వెంకన్న కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని యామాపూర్ గ్రామంలో గల శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా స్వామివారి కల్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్, టీపీసీసీ నాయకుడు జువ్వాడి, కృష్ణారావు, మాజీ జెడ్పీటీసీ జీఎన్ సునీతావెంకట్, సర్పంచ్ తలారి మనీష, ఎంపీటీసీ బొరిగెం వివేక వర్ధిని పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకం


నియామక పత్రాలు అందిస్తున్న కృష్ణారెడ్డి

మెట్‌పల్లి: ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కోటగిరి చైతన్య, అల్లూరి సురేందర్‌రెడ్డిని నియమించారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాలను ఆదివారం ధర్మపురి దేవస్థానం కమిటీ మాజీ అధ్యక్షుడు జువ్వాడి కృష్ణారావు వారికి అందజేశారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏలేటి మహిపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డితో పాటు నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, ఇల్లెందుల రాజు, రాజిరెడ్డి, లింగారెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు మోక్షమెన్నడో?

- గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తప్పని తిప్పలు
- దూరం వెళ్లలేక, మధ్యలోనే మానేస్తున్న విద్యార్థినులు
- ఏర్పాటు చేస్తే మూడు మండలాల వారికి సౌకర్యం


కళాశాలకు వెళ్తున్న విద్యార్థులు

కథలాపూర్: ఆధునిక టెక్నాలజీ పెరగడంతో ప్రపంచమే కుగ్రామంగా మారిందని నేతలు ప్రసంగాల్లో అదరగొడుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంత విద్యార్థులు నేటికీ ఉన్నత చదువుల కోసం అవస్థలు పడుతూనే ఉన్నారు. కథలాపూర్ మండలకేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో నిత్యం కిలోమీటర్ల దూరం ఉన్న డిగ్రీ కళాశాలకు వెళ్లేందుకు అష్టకష్టాలు పడుతూ ప్రయాణించాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. విద్యార్థులు ఎలాగోలా నెట్టుకొస్తున్నప్పటికీ విద్యార్థినుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. డిగ్రీ కళాశాల సమీపంలో లేకపోవడంతో తల్లిదండ్రులు విద్యార్థినులను దూరం పంపలేక మధ్యలోనే చదువు మానిపించేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు దృష్టిసారించి కథలాపూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఏటా 600 మంది ఇంటర్ పూర్తి..

కథలాపూర్ మండలంలో 19 గ్రామాలున్నాయి. ఆయా గ్రామాల్లోని విద్యార్థులు ఇంటర్ కోసం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్‌స్కూల్‌లో చేరుతున్నారు. ఈ రెండు విద్యాసంస్థల్లో ఏటా 350 నుంచి 400 మంది విద్యార్థులు ఇంటర్ పూర్తి చేస్తున్నారు. మరికొంత మంది విద్యార్థులు కోరుట్లలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో చేరుతున్నారు. ప్రతి ఏటా సుమారు ఇంటర్ పూర్తి చేసే విద్యార్థుల సంఖ్య 600 ఉంటుందని అధ్యాపకులు పేర్కొంటున్నారు. డిగ్రీ కళాశాల కథలాపూర్‌లో లేకపోవడంతో దూరంగా ఉన్న కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందని.. వాహనాలపై ఆధారపడి రాకపోకలు సాగించడం ఇబ్బందిగా ఉందని విద్యార్థులు వాపోతున్నారు.

మూడు మండలాల విద్యార్థులకు సౌకర్యం..

కథలాపూర్ మండలకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే కథలాపూర్, బీమారం, రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలాల విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని ఆయా గ్రామాల విద్యార్థులు అంటున్నారు. ప్రస్తుతం ఈ మూడు మండలాల విద్యార్థులు డిగ్రీ చదువుల కోసం కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలకు వెళ్తున్న విషయం తెలిసిందే. కథలాపూర్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే మూడు మండలాల్లోని గ్రామాల విద్యార్థులకు సగటున 10 కిలోమీటర్ల దూరం ఉంటుందని, మరికొన్ని గ్రామాలకు 5కిలోమీటర్ల లోపు దూరం కాలేజీకి వెళ్లిరావడానికి సులువుగా ఉంటుందని విద్యాభిమానులు అంటున్నారు. కథలాపూర్ మండలకేంద్రంలో వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోగా డిగ్రీ కళాశాల మంజూరు చేయించేందుకు ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని విద్యార్థులు, విద్యాభిమానులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కళాశాల మంజూరుకు కృషిచేస్తా



కథలాపూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని గతంలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లా. కథలాపూర్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య చేరువ అవుతుంది. విద్యాశాఖ మంత్రితోపాటు విద్యాశాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి కథలాపూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి చేస్తా.

– చెన్నమనేని రమేశ్‌బాబు, వేములవాడ ఎమ్మెల్యే

ప్రతీ మండలకేంద్రంలో ఉండాలి



కేజీ టూ పీజీ ఉచిత విద్య అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తే సంతోషపడ్డాం. త్వరగా ఆచరణలో పెట్టాలి. ప్రతి మండలంలో ఇంటర్ చదివిన విద్యార్థుల సంఖ్య 10 ఏళ్లుగా పెరిగింది. పట్టణ ప్రాంత విద్యార్థులే కాదు.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఆసక్తిగా ఉన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రతి మండలకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి.

– ఆకుల ప్రశాంత్, డిగ్రీ విద్యార్థి, దుంపేట

ప్రయాణ సౌకర్యం లేక అవస్థలు



ఎస్సెస్సీ, ఇంటర్ వరకు చదువుకునే విద్యార్థినుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. డిగ్రీ కళాశాలలు దూరంగా ఉండటంతో డిగ్రీస్థాయి కోర్సుల్లో చేరే విద్యార్థినుల సంఖ్య తగ్గుతోంది. గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు బస్సు సౌకర్యం లేకపోవడమే ప్రధాన సమస్య. కథలాపూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే ఉన్నత విద్య దగ్గరవుతుంది. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

– పులి శిరీష, ఎంపీటీసీ, పోతారం

ఘనంగా వాసవీమాత జయంతి ఉత్సవాలు


కథలాపూర్: కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు


మల్లాపూర్‌లో కుంకుమార్చన..


సారంగాపూర్: కుంకుమార్చనలో మహిళలు


ధర్మపురిలో కుంకుమార్చనలు

కథలాపూర్: మండలకేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీమాత జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాసవీమాతను ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఊరేగింపుగా శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయానికి తీసుకువచ్చారు. వాసవీమాతకు అభిషేకం చేశారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు నరేందర్, దీక్ష ప్రచారక్ బచ్చు కిషన్, ప్రతినిధులు ఆమెటి శ్రీనివాస్, చింత లక్ష్మణ్, ఆరేటి ప్రసాద్, నీలి శ్రీనివాస్, ఆమెటి గంగాధర్, మారుతి, రమేశ్, నరేశ్, అజయ్, రాజు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో..

మల్లాపూర్: మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీమాత జయంతి ఘనంగా నిర్వహించారు. అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, కిషోర్‌శర్మ స్థాపిత దేవతామూర్తులకు పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు శివ రాంకిషన్, మాజీ అధ్యక్షుడు శివ శ్రీనివాస్, వాసవీక్లబ్ అధ్యక్షుడు మేడి రాకేశ్, సభ్యులు కొండ విశ్వప్రసాద్‌గుప్తా, కస్తూరి సంతోష్, నరేందర్, శ్రీనివాస్, అశ్విన్, గోపి, ఆంజనేయులు, సురేందర్ పాల్గొన్నారు.

సారంగాపూర్‌లో..

సారంగాపూర్: మండలంలోని పెంబట్ల ఆర్యవైశ్యులు నిర్మిస్తున్న శ్రీవాసవీమాత ఆలయంలో ఆదివారం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా మహిళలు అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మరియాల రాజన్న, ప్రధాన కార్యదర్శి యాసాల మల్లిఖార్జున్, గుండ సురేష్, బోడ్ల కైలాసం, వేణు, పాత రమేష్, ఎర్ర నారయణ, గుండేటి రాజేందర్, వావిలాల శేఖర్, జొన్నల శంకరయ్య పాల్గొన్నారు.

ధర్మపురిలో..

ధర్మపురి: పట్టణంలోని వాసవిమాత ఆలయంలో ఆదివారం వాసవీమాత జయంతి ఘనంగా నిర్వహించారు. వాసవీ నిత్యాన్నసత్రం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు.

మోడల్ ఎంసెట్‌కు స్పందన


పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని చైతన్య, అల్ఫోర్స్, నవ్య కళాశాలల్లో కౌన్సిల్ మోడల్ ఎంసెట్ పరీక్ష నిర్వహించారు. అత్యధికంగా విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు.

సంగెంలో పౌరహక్కుల దినోత్సవం


పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కోరుట్లరూరల్: మండలంలోని సంగెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యాలయంలో ఆర్‌ఐ భూమేశ్, సర్పంచ్ చెప్పాల నర్సయ్య, ఉపసర్పంచ్ సాగరిక, వార్డుసభ్యులు కల్లూరు దేవయ్య, డి.రాజు, కారోబార్ అనిల్, గంగారెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా చైతన్య

ఇబ్రహీంపట్నం: యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా గోదూర్‌కు చెందిన కోటగిరి చైతన్య నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆదివారం చైతన్యకు నియామక పత్రం అందించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

✦ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు

సారంగాపూర్: మండలంలోని నాయికపుగూడెం వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేశారు. సింగిల్‌విండో ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో రాత్రిపూట రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో ఈ విషయాన్ని రైతులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు, హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. విండో సీఈవో ఎండీ.ఇస్మాయిల్, ట్రాన్స్‌కో ఏఈ సతీశ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసే ప్రదేశాన్ని పరిశీలించారు.

✦ క్రీడలు మానసిక వికాసానికి దోహదపడుతాయి

మల్లాపూర్: క్రీడలు యువత మానసిక వికాసానికి దోహదపడుతాయని మాజీ ఎంపీపీ బద్దం విజయ నర్సారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని కొత్తదాంరాజుపల్లిలో క్రీడాకారులకు సొంత నిధులతో జెర్సీలు, క్రీడసామగ్రిని ఆమె అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి, నాయకులు జగదీష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గంగారెడ్డి, సుధాకర్, హరీశ్, సురేశ్, రఘు, మణికంఠ పాల్గొన్నారు.

✦ ఉచిత దంతవైద్య శిబిరానికి స్పందన

కోరుట్ల: పట్టణంలోని ఏసికోని గుట్ట ఉర్దూ మీడియం పాఠశాలలో కోరుట్ల సేవాదల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. దంత వైద్యుడు డాక్టర్ సిరికొండ శ్రీనివాస్ దంత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు, ఉపాధ్యక్షుడు వెగ్యారపు అభిషేక్ సోహైల్, మున్నా, పాషాబాయ్ పాల్గొన్నారు.

✦ యువత సన్మార్గంలో ముందుకెళ్లాలి

మల్లాపూర్: యువత సన్మార్గంలో ముందుకెళ్లాలని కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని వేంపల్లిలో క్రీడాకారులకు టీ షర్ట్సలను ఆయన పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ మిట్టపెల్లి జలపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోతు గోపి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోట సంతోష్, మారిశెట్టి మహేశ్, సత్యనారాయణ, బదినపెల్లి వంశీ, క్రీడాకారులు రమేశ్, రాజు, నానం రాకేశ్, రవి, ఉషన్న, శ్రీధర్, శివ, రాజేశ్, శేఖర్, నరేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు నిలిపివేత


డిమాండ్ చేస్తున్న బుగ్గారం గ్రామస్తులు

బుగ్గారం: ప్రభుత్వ కార్యాలయాలను మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న స్థలంలోనే నిర్మించాలని, ఊరికి దూరంగా నిర్మించొద్దని డిమాండ్ చేస్తూ బుగ్గారం గ్రామస్తులు స్థానిక ప్రజాప్రతినిధులను నిలదీశారు. దీంతో చేసేది లేక పనులు నిలిపివేశారు. నూతన మండలానికి అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించడానికి శనివారం గ్రామశివారులోని ఎదురుబోర్ల వద్ద స్థలాన్ని చదునుచేసే పనులను ప్రారంభించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆదివారం పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశమై స్థానిక ప్రజాప్రతినిధులను పిలిపించారు. వారి సమక్షంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. గ్రామానికి దూరంగా ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించొద్దని డిమాండ్‌చేశారు. గ్రామం నడిబొడ్డున సిరివంచకోట రోడ్డులోని బలిదేవర బోరు స్థలంలో 16.35 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, అక్కడే నూతన కార్యాలయ భవనాలు నిర్మించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అందరూ కలిసి పనులు జరిగే ప్రదేశానికి వెళ్లి చదును చేస్తున్న పనులను నిలిపివేశారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసికట్టుగా ఉండి గ్రామం నడిబొడ్డునే నిర్మాణాలు చేపట్టేలా చూడాలని కోరారు.

పశువైద్యంలో ఆధునిక సాంకేతిక మార్పులు


పశువైద్య దినోత్సవంలో విద్యార్థులు

కోరుట్ల: ప్రపంచంలో నేడు పశువైద్యం ఆధునిక, సాంకేతికతకు అనుగుణంగా మార్పులు చెందుతోందని కోరుట్ల పశువైద్య విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ డాక్టర్ టి.మాధవరావు అన్నారు. ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని ఆదివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ మాధవరావు మాట్లాడుతూ మనుషులు, జంతువులు, పర్యావరణ వ్యవస్థ ఏకీకృత విధానమైన వన్ హెల్త్ అనే భావనలో పశువైద్యం కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అనంతరం పెంపుడు కుక్కలకు రేబీస్ నివారణ టీకా వేశారు. నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో ఇస్కాన్ గోశాల పశువులకు పచ్చిగడ్డిని పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ నాగరాజు, డాక్టర్ మాధురి, డాక్టర్ శ్రీనివాసమూర్తి, డాక్టర్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి


తేమశాతం పరిశీలిస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి

మల్లాపూర్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని కొత్తదాంరాజుపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి తేమశాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వేంపేట నర్సారెడ్డి, సీఈవో భూమేశ్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి, నాయకులు బొక్కల నాగరాజు, రైతులు సురేశ్ పాల్గొన్నారు.

పురాతన ఆలయ పునఃనిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న అర్చకులు, గ్రామస్తులు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని అతి పురాతన శ్రీవేణుగోపాలస్వామి ఆలయ పునఃనిర్మాణానికి అర్చకుడు వొద్దిపర్తి మధు కుమారాచార్యుల ఆధ్వర్యంలో ఆదివారం భూమిపూజ చేశారు. గ్రామానికి చెందిన ఓగుల అజయ్ అనే యువకుడు శిథిలావస్థకు చేరిన ఈ ఆలయాన్ని పునఃనిర్మాణం చేయడానికి పూనుకోగా భూమిపూజతో పనులను ప్రారంభించారు. ఎంపీపీ మసర్తి రమేశ్, జెడ్పీటీసీ పాత పద్మ, సర్పంచ్ గుడిసె శ్రీమతి, ఎంపీటీసీ ఆడెపు మల్లీశ్వరి, ఉపసర్పంచ్ పూదారి రమేశ్, శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కొల్లూరి ప్రభాకర్, బీజేపీ మండల అధ్యక్షుడు మ్యాడ జనార్ధన్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి


కరీంనగర్‌కు తరలివెళ్తున్న రేషన్ డీలర్లు

కథలాపూర్: సమస్యలు పరిష్కరించాలని మండలంలోని రేషన్‌డీలర్లు ఆదివారం కరీంనగర్‌కు తరలివెళ్లారు. కరీంనగర్‌లో ఉమ్మడి జిల్లా రేషన్‌డీలర్ల సమావేశం ఉండటంతో వెళ్లినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్‌డీలర్లకు నెలకు రూ.35వేలు వేతనం చెల్లించాలని, వీటితోపాటు మెయింటినెన్స్ చార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు సింగారపు చిన్నయ్య, పొద్దుటూరి జలందర్, కరిపె సత్తయ్య, ముంజ జలందర్‌గౌడ్, దయ్య రాజు, ఎగ్యారపు రమ, రాయికంటి నర్సు, సిద్ధార్థ పాల్గొన్నారు.

మెట్‌పల్లి నుంచి..

మెట్‌పల్లి: కరీంనగర్‌లో ఆదివారం జరిగిన రేషన్ డీలర్ల గౌరవ వేతన సాధన సభకు మెట్‌పల్లి నుంచి డీలర్లు తరలివెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో పట్టణ, మండలానికి చెందిన డీలర్లు వెళ్లారు. కూకట్ల గంగాధర్, మ్యాడపు లావణ్య, మురళి, నగేష్, సుమలత, జ్యోతి, సరిత, పద్మ, నర్సయ్య, సురేశ్, వెంకటి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోరుట్ల 'గోపా' మండల కమిటీ ఎన్నిక


కోరుట్ల గోపా సభ్యులకు సన్మానం

కోరుట్లటౌన్: గోపా అధ్యక్షుడిగా గాడిపెల్లి అంజయ్యగౌడ్, ప్రధాన కారదర్శిగా తిరుమల శ్రీధర్ గౌడ్, కోశాధికారిగా పోతుగంటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా యాగండ్ల గంగాధర్‌గౌడ్, రంగు రమేశ్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా తోడేటి రాజవర్ధన్‌గౌడ్, మదగోని సాయికృష్ణగౌడ్, సంయుక్త కార్యదర్శులుగా మగ్రిపెల్లి సత్యనారాయణగౌడ్, పోతుగంటి వెంకటేశ్వర్లుగౌడ్, కార్యవర్గ సభ్యులుగా గంగాధరి శ్రీలలిత, సుందరగిరి వెంకటేశ్ ఎన్నికై నట్లు ఎన్నికల అధికారి అంబటి రాజయ్యగౌడ్, ఎన్నికల పరిశీలకులు తిరుమల సదాశివగౌడ్, గుర్రం సత్యనారాయణగౌడ్ తెలిపారు.

శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం


పాల్గొన్న భక్తులు

కథలాపూర్: మండలంలోని దుంపేటలో శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణం భక్తజన సందడిలో నిర్వహించారు. సర్పంచ్ అంబటి లత, అర్చకులు వామన్‌శర్మ, నరేశ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ పేరు పెట్టడం హర్షణీయం


పూలమాలలు వేస్తున్న నాయకులు

కోరుట్ల: తెలంగాణకు గుండెకాయ వంటి సచివాలయానికి సీఎం కేసీఆర్ అంబేడ్కర్ పేరు పెట్టడం హర్షణీయమని ఇంటర్నేషనల్ దళిత్ జర్నలిస్ట్ నెట్‌వర్క్ రాష్ట్ర నాయకుడు బలిజ రాజరెడ్డి అన్నారు. సచివాలయ నూతన భవనం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బస్టాండ్‌లో గల అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేశారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు బలిజ సంతోష్, నాయకులు ఎన్నం రాజ్‌కుమార్, ఉయ్యాల శోభన్, గోరుమంతుల నారాయణ, ఇందిరాల హరీశ్, రమేశ్ పాల్గొన్నారు.